తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
27 ఆగస్టు 2026

## మతసామరస్యానికి ప్రతీక నారాయణపేట: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు 26 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం మిలాద్-ఉన్-నబి పండుగ ను పురస్కరించుకుని ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీ ఘనంగా, శాంతియుత వాతావరణంలో జరిగింది. ర్యాలీ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మెయిన్ చౌక్ వద్ద పాల్గొని ముస్లింలకు మిలాద్-ఉన్-నబి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మిలాద్-ఉన్-నబి పండుగ శాంతి, సౌభ్రాతృత్వం, మానవతా విలువలకు ప్రతీక అని అన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుం టూ, ఐక్యత, స్నేహభావం తో జీవించాలని సూచించా రు.నారాయణపేట జిల్లా మతసామరస్యానికి ప్రతీక గా నిలుస్తోందని, హిందూ, ముస్లిం సోదరులు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ అన్ని పండుగలను పరస్పర సహకారంతో, సోదరభావంతో నిర్వహించుకోవడం అభినందనీ యమని ఎస్పీ పేర్కొన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.


మిలాద్-ఉన్-నబి ర్యాలీ సందర్భంగా జిల్లాలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ మార్గమంతా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ర్యాలీ సజావుగా జరిగేలా పోలీసులు నిరంత రం పర్యవేక్షణ చేపట్టారు. ముఖ్య కూడళ్లు, ర్యాలీ మార్గాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ ఉల్ హక్, డీసీఆర్‌బీ డీఎస్పీ మహేష్, సీఐలు శివశంకర్, రవిబాబు, ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్, శిరీష, కృష్ణ చైతన్య, పోలీసు సిబ్బంది, హిందూ, ముస్లిం మత పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

### ఈద్ మిలాద్ ఉన్ నబీ
## ర్యాలీలకు పటిష్ట బందోబస్తు

- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్





**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 26(జనంసాక్షి):** ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ర్యాలీలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ర్యాలీల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని నియంత్రణ గది నుంచి సీసీ కెమెరాల ద్వారా బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ స్వయంగా పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు.ర్యాలీలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన ముస్లిం మత పెద్దలు, ర్యాలీ నిర్వాహకులు, జిల్లా ప్రజలకు ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## చదువు మధ్యలో ఆగినవారికి ఓపెన్ విద్యతో మరో అవకాశం

- ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**మెదక్, ఆగస్టు 26 (జనంసాక్షి):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ పది, ఇంటర్మీడియట్ ప్రవేశాలపై రూపొందించిన ప్రచార పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, వయోజన విద్యా ప్రాజెక్టు డైరెక్టర్ మురళీమోహన్, విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రాజు, మెదక్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఎ. వరప్రసాద్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన 14 ఏళ్లు పైబడిన విద్యార్థులు, యువతీ యువకులకు ఓపెన్ స్కూల్ విద్య చక్కని అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. విద్యను కొనసాగించాలనే ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

### మిలాద్-ఉన్-నబీ సందర్భంగా
## రక్తదాన శిబిరం - హాజరైన అదనపు కలెక్టర్

- టీమ్ సోషల్ వర్కర్స్ సేవలను అభినందించిన అదనపు కలెక్టర్, రక్తదానం ప్రాణదానంతో సమానమని వెల్లడి



**మహబూబ్‌నగర్, అర్బన్ ఆగస్టు 26 (జనంసాక్షి):** మిలాద్-ఉన్-నబీ సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో 'టీమ్ సోషల్ వర్కర్స్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజ సేవలో అంకితభావంతో కృషి చేస్తూ రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన టీమ్ సోషల్ వర్కర్స్ సభ్యులను, స్వచ్ఛంద కార్యకర్తలను అభినందించారు.
స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ.. రక్తదానం అనేది విలువైన ప్రాణాలను కాపాడే గొప్ప కార్యమని పేర్కొన్నారు. రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి క్రమం తప్పకుండా రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదాతల సహకారాన్ని, ప్రజల్లో రక్తదానంపై అవగాహన కల్పిస్తున్న నిర్వాహకుల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీమ్ సోషల్ వర్కర్స్ సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు, రక్తదాతలు పాల్గొన్నారు.

## కంచుపాడు వేదికగా సురవరం స్ఫూర్తి...

- ఎర్రజెండా ఆశయాలకు మళ్ళీ పిలుపు



**ఉండవెల్లి, ఆగస్టు 26(జనంసాక్షి):** సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి దివంగత సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని ఎంపీ మల్లు రవి అన్నారు. ఉండవెల్లి మండలం కంచుపాడులో సురవరం మొదటి వర్ధంతి సభ ఘనంగా జరిగింది.

మిగతా 8లో..

## గురుకులాల్లో ఖాళీ పోస్టులను పదోన్నతులతో భర్తీ చేయాలి

- ఉపాధ్యాయుల సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించాలి లేకుంటే ఆందోళనకు సిద్ధం
- టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఈ.టి.ఎల్.ఎ తిర్.లెఫ్ట రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆవుల సైదులు
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యుల ఓఎస్డీకి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల వినతి



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 26 (జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను అర్హత కలిగిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం ద్వారా వెంటనే భర్తీ చేయాలని టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఈ.టి.ఎల్.ఎ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆవుల సైదులు, టీఆర్ లెఫ్ట్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఓఎస్డీ విజయ్ కుమార్‌కు సచివాలయంలో వినతిపత్రం అందజేశారు.
గురుకులాల్లో సిబ్బంది కొరతతో బోధన, విద్యా నిర్వహణపై ప్రభావం పడుతోందని తెలిపారు. అన్ని క్యాడర్లలో ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న జెడ్ఓ పోస్టులు, సుమారు 150 ప్రిన్సిపల్ పోస్టులు, జూనియర్ లెక్చరర్, పీజీటీ పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల ప్రొబేషన్ డిక్లరేషన్, ఏకరూప స్టాఫింగ్ ప్యాట్రన్ అమలు, 317 జీవో బాధితుల సమస్యల పరిష్కారం, పెండింగ్ డీఏ ఎరియర్స్ విడుదల, అన్ని గురుకులాలకు కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, పీఈటీ ఉపాధ్యాయులకు క్రాస్ ప్రమోషన్ల అవకాశం కల్పించాలని, సీఓఈల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ పోస్టులను భర్తీ చేయాలని తెలిపారు.
15 రోజుల్లో పరిష్కరించాలి: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించకపోతే సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట నిరసనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఓఎస్డీ విజయ్ కుమార్ హామీ ఇచ్చారు. అనంతరం సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ కార్యదర్శి విజయేందిర బోయి కార్యాలయంలోనూ వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కె.నాగరాజు, డి.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలకు కాంగ్రెస్ శ్రేణులు తప్పనిసరిగా హాజరు కావాలి



**మెదక్, ఆగస్టు 26 (జనంసాక్షి):** పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు మెదక్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న గ్రామ సభలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు.
గ్రామ సర్పంచులు, బూత్ స్థాయి ఏజెంట్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామసభల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన సూచించారు. ముఖ్యంగా బూత్ స్థాయి ఏజెంట్లు గ్రామసభలకు తప్పనిసరిగా హాజరై ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా ముసాయిదాపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారితో పాటు, అర్హత ఉన్నప్పటికీ పేర్లు నమోదు కాని ఓటర్ల వివరాలను పరిశీలించి, వారి పేర్లు జాబితాలో నమోదు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.
అర్హులైన ఓటర్లకు సంబంధించిన నోటీసులు, ఇతర అవసరమైన ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి అర్హుడికి ఓటుహక్కు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు గ్రామసభల్లో చురుగ్గా పాల్గొని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు.

## విరహత్ అలీని పరామర్శించిన 'జనంసాక్షి' దినపత్రిక ఎండి రహమాన్, పలువురు జర్నలిస్టులు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 26 (జనంసాక్షి):** గత వారం రోజుల క్రితం మాతృవియోగానికి గురైన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఖాజా విరహత్ అలీని 'జనంసాక్షి' దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ ఎండి రహమాన్ పరామర్శించారు. బుధవారం గజ్వేల్‌లోని విరహత్ నివాసంలో ఆయనను కలిసి విరహత్ తల్లి ఉన్నిసా బేగం మృతికి సంతాపాన్ని ప్రకటించి పరామర్శించారు. కాగా 'జనం సాక్షి' దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ రహమాన్‌తో పాటు చీఫ్ ఎడిటర్ రవిచంద్ర కూడా పాల్గొని విరహత్‌ను పరామర్శించారు. అదేవిధంగా ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) సభ్యురాలు, మహా న్యూస్ ఛానల్ ఎడిటర్ అజిత, మహిళా జర్నలిస్టు నాయకులు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకురాలు, ప్రెస్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్



ఉపాధ్యక్షురాలు అత్తలూరి అరుణ, టీయుడబ్ల్యూజే మహిళా విభాగం కన్వీనర్ కళ్యాణం రాజేశ్వరీ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు వెలిజాల చంద్రశేఖర్, వరంగల్ సీనియర్ పాత్రికేయులు కొండల్‌రావు, రజనీకాంత్‌లు విరహత్‌ను పరామర్శించారు. వారి వెంట గజ్వేల్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవి పాల్గొన్నారు.

# ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సువర్ణావకాశం



**మెదక్, ఆగస్టు 26 (జనంసాక్షి):** ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం ద్వారా జిల్లాలో సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు, ఇప్పటికే ఉన్న యూనిట్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ యాదగిరి తెలిపారు. మెదక్ జిల్లా పారిశ్రామిక శాఖ ఆధ్వర్యంలో పథకంపై అవగాహన, ప్రోత్సాహక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ వ్యాపారులు, స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, రైతులు, ఔత్సాహికులకు ఆర్థిక సహాయం, సాంకేతిక మార్గదర్శకత్వం, వ్యాపారాభివృద్ధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.
పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్, ధాన్యాలు, పప్పుదినుసులు, మసాలాలు, బేకరీ ఉత్పత్తులు, పాలు, పాల ఉత్పత్తులు, నూనెగింజల ప్రాసెసింగ్, పచ్చళ్లు, జామ్‌లు, పండ్ల గుజ్జు, ఎండబెట్టిన ఆహార ఉత్పత్తులు, సిద్ధంగా తినే ఆహార ఉత్పత్తుల తయారీ వంటి యూనిట్లకు ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుందని యాదగిరి వివరించారు. అర్హత కలిగిన వ్యక్తిగత సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ యూనిట్లకు రుణంతో అనుసంధానమైన మూలధన రాయితీ, స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, సహకార సంఘాలు తదితర సమూహ ఆధారిత సంస్థలకు తగిన సహాయం అందుతుందని తెలిపారు. ఆహార ఉత్పత్తుల విలువ పెంపు, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్, బ్యాంకు రుణాలు, ప్రాజెక్టు నివేదిక తయారీ, సాంకేతిక అంశాలు, వ్యాపార ప్రణాళికపై మార్గదర్శకత్వం అందిస్తామని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ప్రాజెక్టు సమన్వయకర్త డి.ఎస్. అమర్‌సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో రైతులు, స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, యువత స్థానికంగా లభించే వ్యవసాయ ఉత్పత్తుల ఆధారంగా చిన్నతరహా ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రాజెక్టు ఎంపిక, ప్రాజెక్టు నివేదిక తయారీ, యంత్రాల ఎంపిక, విలువ పెంపు, ప్యాకేజింగ్, మార్కెట్ అనుసంధానం వంటి అంశాల్లో ఆసక్తి ఉన్న ఔత్సాహికులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తామని చెప్పారు.
ఆసక్తి ఉన్న వారు మరిన్ని వివరాల కోసం జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ యాదగిరిని సంప్రదించాలని, ప్రాజెక్టు సమన్వయకర్త డి.ఎస్. అమర్‌సింగ్‌ను 9493438347 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. స్థానిక వ్యవసాయ ఉత్పత్తులకు విలువ పెంచడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆహార ప్రాసెసింగ్ ద్వారా స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పారిశ్రామిక శాఖ కోరింది.

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**బాలానగర్, ఆగస్టు 26 (జనంసాక్షి):** బాలానగర్ మండలం సూరారం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు పూజారి నరసింహులు, రాపల్లె యాదయ్య, పూజారి జగన్, లింగంతో పాటు 30 మంది బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా.సి.లక్ష్మారెడ్డి సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో పాత, కొత్త అనే తేడా లేకుండా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని సూచించారు. బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకువచ్చి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన.. సర్పంచ్



**సదాశివపేట, ఆగస్టు 26 (జనంసాక్షి):** సదాశివపేట మండల పరిధి మాచిరెడ్డిపల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాన్ని గ్రామ సర్పంచ్ కలాలి మోహన్ గౌడ్ లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. అర్హులైన పేదలకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డిల సహకారంతో మంజూరు చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామ సర్పంచ్




**కొల్చారం, ఆగస్టు 26(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశం రాజమణి ద్వితీయ పుత్రుడు అనిల్ చారి వివాహ వేడుకలు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగాయి. వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న ఉషయ్య బిజెపి పార్టీ మెదక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎంచర్ల శేఖర్ యాదవ్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో హాయిగా మీ దాంపత్య జీవితాన్ని ఇలాగే కొనసాగాలని దంపతులను దీవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సందాపురం నిర్మల శేఖర్ యాదవ్, వార్డు మెంబర్ ఎంచర్ల మల్లేష్ యాదవ్, ఎం చర్ల శ్రీను, వడ్ల బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా మంత్రి దామోదర్ రాజనర్సింహ



**జోగిపేట, ఆగస్టు 26 (జనంసాక్షి):** జర్నలిస్టులకు అండగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశఖ మంత్రి దామోదర రాజనర్సింహ నిలుస్తున్నారని రాష్ట్ర సోషల్ మీడియా ప్రచార కమిటీ సభ్యులు మునిపల్లి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అందోల్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు అల్లాదుర్గం భూమయ్య ఇటీవల మెదడులో రక్తస్రావంతో అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం సీనియర్ జర్నలిస్ట్ మునిపల్లి యాదగిరి ద్వారా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి వెళ్లింది.విషయం తెలిసిన వెంటనే మంత్రి స్పందించి ఆస్పత్రికి చేరుకుని వైద్యులతో మాట్లాడారు. భూమయ్యకు మెరుగైన వైద్యం అందించాలని సూచించడంతో పాటు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మంత్రి చొరవతో భూమయ్యకు మెరుగైన వైద్య సేవలు అందగా ప్రస్తుతం కోలుకుంటున్నారు.
భూమయ్య ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిన విషయం తెలుసుకున్న మంత్రి ఆనందం వ్యక్తం చేసి, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అందోల్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు మంత్రి దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
జర్నలిస్టులకు ఆపద సమయంలో అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తున్న మంత్రి సేవలు వెలకట్టలేనివని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర సోషల్ మీడియా ప్రచార కమిటీ సభ్యులు మునిపల్లి యాదగిరి అన్నారు. జర్నలిస్టుల పట్ల మంత్రి చూపుతున్న ఆదరణను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని తెలిపారు.

## జర్నలిస్టు యూనియన్ నేత విరాహత్ అలీని పరామర్శించిన పలువురు ప్రముఖులు



**సిద్దిపేట బ్యూరో, ఆగస్టు 26 (జనంసాక్షి):** ఇటీవల మాతృ వియోగానికి గురైన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయుడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీని బుధవారం గజ్వేల్ పట్టణంలోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు కలిసి పరామర్శించారు. ఎమ్మెల్సీ కోదండరాం, తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.వి.శ్రీనివాస్, జనంసాక్షి పత్రిక సంపాదకులు ఎం.ఎం.రెహమాన్, ప్రజా గాయకులు ఏపూరి సోమన్న, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జాతీయ కార్యవర్గ సభ్యురాలు, మహా న్యూస్ ఛానెల్ ఎడిటర్ అజిత, టీయుడబ్ల్యూజే రాష్ట్ర నాయకురాలు, ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఉపాధ్యక్షురాలు అత్తలూరి అరుణ, టీయుడబ్ల్యూజే మహిళా విభాగం కన్వీనర్ కళ్యాణం రాజేశ్వరీ, హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ జేఏసీ నాయకులు సూరజ్, గజ్వేల్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవి, తెలంగాణ సర్జన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ లింగం, టీయుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు వెలిజాల చంద్రశేఖర్, వరంగల్ సీనియర్ పాత్రికేయులు కొండల్ రావు, రజనీకాంత్ లతో పాటు ఆయా జిల్లాలకు చెందిన జర్నలిస్టులు విరాహత్ అలీని పరామర్శించి ఓదార్చారు.

## పేటలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



**పెద్ద శంకరంపేట్, ఆగస్టు 26 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేటలో ముస్లిం సోదరులు బుధవారం మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట పట్టణ పురవీధుల గుండా ముస్లిం సోదరులు ర్యాలీ నిర్వహించారు. ముస్లిం సోదరులు మజీద్‌లలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. పెద్ద శంకరంపేట పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## మండలంలో ఘనంగా మీలాదిన్ నబీ వేడుకలు



**రాయికోడ్, ఆగస్టు 26, (జనంసాక్షి):** మండల కేంద్రమైన రాయికోడ్‌తో పాటు మండలంలోని జంబిగి కే, సింగీతం, శిరూర్, మామిడిపల్లి, మాటూరు తదితర గ్రామాలలో మహమ్మద్ ప్రవక్త జన్మదినము సందర్భంగా మైనారిటీ సోదరులు మిలదిన్ నబి వేడుకలనుబుధవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మసీద్ నుండి గ్రామ పురవీధుల గుండా జెండాలతో ర్యాలీ నిర్వహించారు. జంబిగి గ్రామంలో మైనార్టీ సోదరులు గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. సింగీతం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై చైతన్య కిరణ్ ఏఎస్ఐ బక్కన్న లు పాల్గొనగా మైనార్టీ సోదరులు వారికి శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో పలు గ్రామాల మైనార్టీలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ విద్య పరిశోధన పర్యటనకు పెద్ద శంకరంపేట ఉపాధ్యాయుడు ఎంపిక...



**పెద్ద శంకరంపేట్, ఆగస్టు 26 (జనంసాక్షి):** తెలంగాణ విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ విద్యా పరిశోధన పర్యటనకు మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటకు చెందిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు (ఎస్‌జిటి) బి.ప్రసన్నకుమార్ ఎంపికయ్యారు.. ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు నూతన బోధన పద్ధతులను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను విద్యాశాఖ ఈ ప్రత్యేక కార్యక్రమం కింద ఎంపిక చేసింది. సింగపూర్ లోని విద్య సంస్థలు పాఠశాలలను సందర్శించి అక్కడ అమలవుతున్న క్లాస్ రూమ్ బోధన పద్ధతులు విద్యార్థుల మూల్యాంకనం డిజిటల్ లెర్నింగ్ అనుభవాత్మక విద్య సమ్మిళిత విద్యా విధానాలు పాఠశాల నిర్వహణలోని ఉత్తమ పద్ధతులను పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా బి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ తెలంగాణ పాఠశాల విద్యాశాఖ అందించిన ఈ రుదైన అంతర్జాతీయ ఎక్స్‌పోజర్ అవకాశానికి కృతజ్ఞతలు తెలిపారు. సింగపూర్ విద్యా విధానంలోని ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసి వాటిలో తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులకు అనుగుణంగా ఉపయోగపడే అంశాలను స్వీకరించి విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రాథమిక స్థాయిలో పునాది అభ్యసన సామర్థ్యాల (ఎఫ్ ఎల్ ఎన్) అభివృద్ధి విద్యార్థి కేంద్రీత బోధన సాంకేతిక వినియోగం వినూత్న అభ్యసనా పద్ధతులను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సింగపూర్ పర్యటన ద్వారా పొందిన అనుభవాలు నూతన ఆలోచనలు ఉత్తమ విద్య పద్ధతులను ఇతర ఉపాధ్యాయులతో పంచుకోవడం ద్వారా వాటిని విస్తృతంగా వినియోగం లోకి తీసుకురావడానికి కృషి చేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన అభ్యసన ప్రక్రియను మరింత బలోపేతం చేయడంలో ఈ అంతర్జాతీయ ఎక్స్ పోజర్ విజిట్ దోహదపడుతుందన్నారు.

# ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలు

- ఓటర్ జాబితాలో పేర్లు, వివరాలు సరిచూసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ బ్యూరో, ఆగస్టు 26 (జనంసాక్షి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఆగస్టు 27న జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామసభలు, వార్డుసభలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఈ సభల్లో పోలింగ్ కేంద్ర స్థాయి అధికారులు ఓటరు జాబితాలను ప్రజల సమక్షంలో చదివి వినిపిస్తారని, ఓటర్లు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. కొత్తగా పేరు నమోదు చేసుకునేందుకు ఫారం-6, పేరు తొలగింపు లేదా అభ్యంతరాల కోసం ఫారం-7, వివరాల సవరణకు ఫారం-8 వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆచూకీ లేని, ఇతర ప్రాంతాలకు తరలిపోయిన, మరణించిన, రెండు చోట్ల నమోదైన ఓటర్ల వివరాలను కూడా సభల్లో ప్రజల పరిశీలనకు ఉంచుతామని కలెక్టర్ పేర్కొన్నారు. తప్పులు ఉంటే తగిన ఆధారాలతో సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అసంగత వివరాలు ఉన్న లేదా గత ఓటరు జాబితాతో అనుసంధానం కాని ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు సమీప గ్రామ పంచాయతీ భవనం లేదా వార్డు కార్యాలయంలో విచారణలు నిర్వహిస్తామని, నోటీసులు అందుకున్న వారు నిర్ణీత తేదీ, సమయానికి అవసరమైన అసలు ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు. 2026 అక్టోబర్ 1ను అర్హత తేదీగా నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. వయస్సు, పుట్టిన తేదీ ఆధారంగా అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆధార్, పాస్‌పోర్టు, జనన ధ్రువపత్రం, పదో తరగతి లేదా ఇతర విద్యార్హత పత్రాలు, కుటుంబ నమోదుపత్రం, ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు కార్డు, పింఛను పత్రం తదితర గుర్తింపు ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం పరిగణనలోకి తీసుకుంటారని వివరించారు.

2002 ప్రత్యేక సమగ్ర సవరణ జాబితాతో వివరాలు సక్రమంగా అనుసంధానమైన ఓటర్లు అదనపు ధ్రువపత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. ఆగస్టు 10లోగా గణన పత్రం సమర్పించని వారు దావాలు, అభ్యంతరాల సమయంలో ఫారం-6తో పాటు నిర్ణీత ప్రకటన పత్రాన్ని సమర్పించవచ్చని తెలిపారు.

ప్రతి ఓటరూ ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు. పేరు నమోదు కాకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సందేహాలు, సమస్యల పరిష్కారానికి 1950 ఉచిత సహాయ సంఖ్యను సంప్రదించవచ్చని తెలిపారు.

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీని పరామర్శించారు



**సంగారెడ్డి, ఆగస్టు 26 (జనంసాక్షి):** టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ మాతృమూర్తి ఇటీవల గజ్వేల్ పట్టణంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టియుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు అడెం మల్లేశం, సదాశివపేట తాలూకా అధ్యక్షుడు ఎండి హాజీ, సదాశివపేట సీనియర్ జర్నలిస్ట్ నాయకులు ఉల్లిగడ్డల శివ కుమార్, శ్రీధర్ జైన్, నీలి శ్రీకాంత్ బుధవారం గజ్వేల్ లోని తన నివాసంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాత్ అలీని పరామర్శించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

## నేడు లోకపల్లి ఆంజనేయ స్వామి శిఖర ప్రతిష్ట



**నారాయణపేట, ఆగస్టు 26(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలో గల లోకాయపల్లి సంస్థానంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కోట ఆంజ నేయ స్వామి దేవాలయ శిఖర ప్రారంభోత్సవం,కలశ ప్రతిష్ఠాపన ఈ నెల 27న గురువారంఉదయం10:55 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ ఉత్సవాన్ని పురస్క రించుకొని బుధవారం ఉదయం 9:00 గంటలకు నుండి వేద బ్రాహ్మణులచే పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శిఖర కలశ దాతలు హైదరాబాద్ వాస్తవ్యులు సంధ్యారాణి వెంకటరమణ సాగర్ ఎంతో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లోకపల్లి లక్ష్మమ్మ మాత, శ్రీ శ్రీ కోట ఆంజనేయస్వామి దివ్య ఆశీస్సులు పొందగలరని అందరినీ సాదరంగా ఆహ్వానం పలుకుతూ హిందూ బంధువులందరు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## చేర్యాల సీహెచ్‌సీ సెంటర్‌లో వారంలో మూడు రోజులు దంత వైద్య సేవలు

- ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.దేవేందర్



**చేర్యాల, ఆగస్టు 26(జనంసాక్షి):** చేర్యాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్సి)లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.దేవేందర్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. స్త్రీలు, చిన్నపిల్లల వైద్యులతో పాటు ఇక నుండి వారంలో 3 రోజులు మంగళ, గురు, శుక్ర వారాల్లో డెంటల్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులతోపాటు పాముకాటుకు ఉచిత వైద్యం, అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. చేర్యాల పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఆస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బాలానగర్ అమ్మపల్లిలో కనుల పండుగగా పోచమ్మ బోనాల మహోత్సవం!



**బాలానగర్, ఆగస్టు 26 (జనం సాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్, మండలం కేంద్రంలో అమ్మపల్లి గ్రామంలో పోచమ్మ బోనాలు బుధవారం కనుల పండుగగా జరిగాయి. గ్రామ మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకుని డప్పు చప్పుళ్ళు, వాయిద్యాల నడుమ నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు మహిళలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మల వెంకటేశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజేశ్వరి దత్తాత్రేయ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రవక్త జయంతి వేళ.. గద్వాలలో మిన్నంటిన 'నారే తక్బీర్' నినాదాలు



**అలంపూర్/గద్వాల, ఆగస్టు 26(జనంసాక్షి):** మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా జరిగాయి. హిందూ పుణ్యక్షేత్రమైన అలంపూర్ పట్టణంలో ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు.ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీలో యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నారే తక్బీర్ నినాదాలతో పట్టణం మార్మోగింది. ప్రవక్త బోధించిన శాంతి, సౌభ్రాతృత్వ సందేశాన్ని చాటారు.అలాగే గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయగా, ర్యాలీలు ప్రశాంతంగా ముగిశాయి.

# 22A జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి

• అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి • ఈ నెల 29న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నాకు పిలుపు • మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో నిరసన జ్వాల • 600 ఎకరాలకు పైగా భూములు, 200 సర్వే నంబర్లను ప్రొహిబిటెడ్ జాబితాలో పెట్టడంపై విమర్శలు



**అమీన్‌పూర్, ఆగస్టు 26 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 22A నిషేధిత భూముల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం అమీన్‌పూర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నిర్ణయం కాలనీవాసులు, ప్లాట్ల యజమానులపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. అమీన్‌పూర్ పరిధిలో 200కు పైగా సర్వే నంబర్లలోని 600 ఎకరాలకు పైగా భూములను ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. హెచ్ఎండీఏ అనుమతులు పొందిన లేఅవుట్లను కూడా నిషేధిత జాబితాలో చేర్చడం సమంజసం కాదన్నారు. సర్వే నంబర్ 157లో ఇద్దరు రైతుల మధ్య రెండు ఎకరాల వివాదం ఉంటే, మొత్తం 12 ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చడం సరికాదని విమర్శించారు. స్వాతంత్ర్య సమర యోధులకు కేటాయించిన భూములనూ జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 29న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నవ్య సర్కిల్ (గ్రీన్ ఫీల్డ్) వద్ద భారీ మహాధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో జరిగే ధర్నాకు మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. సమస్య పరిష్కారం కాకపోతే కలెక్టరేట్ ముట్టడికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. 22A జీవోను ఎత్తివేసే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## హనుమాన్ మందిరానికి భూమి పూజ



**నిజాంపేట, ఆగస్టు 26 (జనంసాక్షి):** మండల పరిధిలోని షౌకత్‌పల్లి గ్రామంలో హనుమాన్ మందిరం కోసం మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్ భూమి పూజ చేశారు. గ్రామ సర్పంచ్ సునీత బాబు, ఉప సర్పంచ్ సూరా రాములు, ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలని గ్రామస్తులు ఎమ్మెల్యేని కోరగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో దేవాలయం కు శంకుస్థాపన చేయడం ఇదే మొదటిసారి అని చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సర్పంచుల పోరం అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి, రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అమర సేనా రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నసీరుద్దీన్, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ రాజు సేట్, కోఆప్షన్ సభ్యులు దేమే యాదగిరి, నిజాంపేట గ్రామ అధ్యక్షులు బాబు, ఎమ్మార్పీ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు , మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లింగం గౌడ్, వార్డు మెంబర్లు ప్రశాంత్, సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో మిలాద్ ఉన్ నబీ ప్రార్థనలు



**టేక్మాల్, ఆగస్టు 26 (జనంసాక్షి):** టేక్మాల్ మండల వ్యాప్తంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక దర్గాలు, ఈద్గాల్లో మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వ సందేశాలను మత పెద్దలు వివరించారు. అనంతరం నాట్, దువా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

# పంచాయతీ ట్రాక్టర్ వ్యక్తిగత పనులకు వినియోగం?

• గ్రామపంచాయతీ ట్రాక్టర్‌పై పంచాయతీ!
• పంచాయతీ ట్రాక్టర్‌ను అడ్డుకున్న ఉపసర్పంచ్



**రాజోలి, ఆగస్టు 26 (జనంసాక్షి):** మండలంలోని మాన్‌దొడ్డి గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్‌ను సర్పంచ్ సుజాత భర్త వ్యక్తిగత పనులకు వినియోగిస్తున్నారని ఉపసర్పంచ్ భీమన్న ఆరోపించారు. బుధవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో పంచాయతీ ట్రాక్టర్‌లో ఇనుప కడ్డీలు, ఇంటి నిర్మాణ సామగ్రిని తరలిస్తుండగా పచ్చర్ల గ్రామంలో తాను అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గతంలోనూ సర్పంచ్ భర్త పంచాయతీ ట్రాక్టర్‌ను వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు భీమన్న ఆరోపించారు. అనంతరం పంచాయతీ ట్రాక్టర్‌ను పచ్చర్ల గ్రామ సర్పంచ్‌కు అప్పగించినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎంపీడీఓ అబ్దుల్ సయ్యద్ ఖాన్‌కు చరవాణి ద్వారా ఫిర్యాదు చేయగా, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఉపసర్పంచ్ భీమన్న తెలిపారు.

## ఘనంగా చిట్టెం నర్సిరెడ్డి జయంతి వేడుకలు



**కృష్ణ, ఆగస్టు 26, (జనంసాక్షి):** మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి 97వ జయంతిని పురస్కరించుకొని కృష్ణ మండలం గుడేబల్లూరు శివారులోని టై-రోడ్డు వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్తల్ నియోజిక వర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరై చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టెం నర్సిరెడ్డి తన జీవితాంతం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డారని , ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్కారు బడి సత్తా.. సింగపూర్ స్టడీకి గద్వాల హెచ్ఎం



**గద్వాల, ఆగస్టు 26(జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన విద్యా అధ్యయనం కోసం అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా విదేశీ పర్యటనలో భాగంగా సింగపూర్ దేశానికి వెళ్లేందుకు గద్వాల జిల్లా వాసి ఎంపికయ్యారు. అయిజ మండలం యూపీఎస్ తుప్పత్రాల పాఠశాల హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న కె.రవీంద్ర ధీర విద్యా అధ్యయనం కోసం త్వరలో సింగపూర్ కు వెళ్లనున్నారు. జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో చాటుతున్న ఆయనకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా అభినందనలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కంఠారెడ్డి.తిరుపతిరెడ్డి



**మెదక్ టౌన్, ఆగస్టు 26 (జనంసాక్షి):** మెదక్ పట్టణం ద్వారకానగర్ కాలనీకి చెందిన సాయినేని. సునీల్‌రావు-ప్రసన్న దంపతుల కుమార్తె అభిజ్ఞ వివాహం సతీష్‌రావుతో బుధవారం హైదరాబాద్ కొంపల్లిలోని హైందవ నిమంత్రణ్ కన్వెన్షన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి. తిరుపతిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్‌రెడ్డి, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ. మల్లికార్జున్‌గౌడ్, సీనియర్ నాయకులు ప్రభురెడ్డి, రాంరెడ్డి, శంకరంపేట మండల పార్టీ అధ్యక్షుడు పట్లోరి రాజు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఈద్ మిలాద్ ఉన్నబి వేడుకలు



**తూప్రాన్, ఆగస్టు 26(జనంసాక్షి):** ఈద్ ములాదున్నబి పండుగ సందర్భంగా మనోహరాబాద్ మసీదు నుండి రోడ్డు ముస్లింలు ర్యాలీ నిర్వహించారు అనంతరం మసీదులో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు మైనారిటీ మండల అధ్యక్షులు జావిద్ పాషా అజీజ్ ఖాన్ రఫీక్ సర్భుద్దీన్ మహమ్మద్ బేగ్ సమద్ సమియోద్దీన్ రజాక్ ఉస్మాన్ రహీం లైక్ ముబారక్ మొయిస్ మన్సూర్ తౌఫిక్ అన్వర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శాంతి ర్యాలీ



**మెదక్, ఆగస్టు 26(జనంసాక్షి):** మెదక్ జిల్లా కేంద్రంలో హాజ్రత్ మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. భక్తిశ్రద్ధలు, శాంతి సందేశం తో నిర్వహించిన ఈ ర్యాలీకి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. జిలాని గద్ద ప్రాంతం నుంచి ర్యాలీ ప్రారంభమై బిగ్ బజార్, చమన్, పోస్ట్ ఆఫీస్, ప్రధాన చౌరస్తా, పాత బస్టాండ్ మీదుగా కొనసాగి క్రిస్టల్ గార్డెన్ వద్ద ముగిసింది. ర్యాలీ సాగిన ప్రధాన మార్గాల్లో ప్రజలు ఆసక్తిగా తిలకించగా, నిర్వాహకులు శాంతియుతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కట్టిదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్ సిబ్బందిని మోహరించి ట్రాఫిక్కు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టారు. ర్యాలీ మార్గంలో శాంతిభద్రతలను పర్యవేక్షిస్తూ పోలీసు అధికారులు బందోబస్తును సమన్వయం చేశారు. ఈ సందర్భంగా జామే మసీద్ ఇమామ్ సయ్యద్ ఖాజా మైనుద్దీన్, మౌలానా జావిద్ అలీ ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. మహమ్మద్ ప్రవక్త జీవిత విధానం, బోధనలు మానవతా విలువలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని వారు పేర్కొన్నారు. ప్రవక్త చూపిన శాంతి ప్రేమ సోదర భావం కరుణ సహనం ఐక్యత వంటి సద్గుణాలను మన జీవితాలు ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఫాజిల్, అతిక్, మై సన్, మన్సూర్, కౌన్సిలర్లు హైమద్ అలీ, సాదక్, జుబేర్, సయ్యద్ అలీ సిద్ది అక్బర్ షాహిద్, నాజర్ అలీ, మౌలానా అసలం రాజా, కాజా గౌస్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రేంవర్క్ యాప్‌పై నేడు రైతులకు అవగాహన

- యూరియా బుకింగ్ సమస్యలపై సందేహాల నివృత్తి
- మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి



**కొల్చారం, ఆగస్టు 26 (జనంసాక్షి):** కొల్చారం రైతు వేదికలో గురువారం ఉదయం 10.30 గంటలకు ఫ్రేంవర్క్ ఫర్ ఫర్టిలైజర్ సెల్ యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి తెలిపారు.
యాప్‌లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు, యూరియా బుకింగ్ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించడంతో పాటు రైతుల సందేహాలను నివృత్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని రైతు సోదరులందరూ కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## వీరన్నపేటలో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం



**చేర్యాల, ఆగస్టు 26(జనంసాక్షి):** చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలో పెద్దింటి భాగ్య మురళి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేర్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంజ మల్లేశం హాజరై రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు సూర్న శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పొన్నబోయిన కరుణాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండాపురం మధు, మైనార్టీ సెల్ అధ్యక్షులు కలీం పాషా, గౌండ్ల శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ గౌండ్ల భాస్కర్, బైర శ్రీశైలం, కొమ్ము శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**చేర్యాల, ఆగస్టు 26 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ, కొమ్మూరి యువసేన కడవేరుగు గ్రామ అధ్యక్షుడు మెరుగు శ్రీధర్ చెల్లెలు వివాహ వేడుకకు కాంగ్రెస్ నాయకులు బుధవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంజ మల్లేశం, చేర్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలు వంగ జయ ముకుంద రెడ్డి, నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్ గూడపు మహేష్, జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తాటికొండ సదానందం,చేర్యాల మైనార్టీ సెల్ అధ్యక్షుడు కలీం పాషా, మండల ఉపాధ్యక్షుడు మాదాసు మల్లేశం వివాహ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపి నూతన వధూవరులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో నిండు నూరేళు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## చిట్టెం నర్సిరెడ్డి సేవలు చిరస్మరణీయం



**నారాయణపేట ఆగస్టు 26 (జనంసాక్షి):** ఉమ్మడిమక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి 97వ జయంతి వేడుకలు బుధవారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ నాయకుడు చిట్టెం అభిజయ్ రెడ్డి స్థానిక సత్యనారాయణ స్వామి చౌరస్తాలో ఉన్న చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్లు సుధాకర్ ,బండి వేణు గోపాల్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై బీఎల్ఏలకు కీలక సూచనలు

- వచ్చే 15 రోజులు అప్రమత్తంగా పనిచేయాలి: జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి





**సంగారెడ్డి, ఆగస్టు 26 (జనంసాక్షి):** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా వచ్చే 15 రోజులు బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) అత్యంత అప్రమత్తంగా పనిచేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సూచించారు. వారి ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి నియోజకవర్గంలోని బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని సంగారెడ్డి పట్టణంలోని క్లాసిక్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్పొరేషన్ చైర్మన్, ఎస్ఐఆర్ ప్రక్రియ పార్లమెంట్ కోఆర్డినేటర్ వెన్నెల గద్దర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, అసెంబ్లీ కోఆర్డినేటర్ దయాకర్, ప్రధాన శిక్షకుడు చైతన్య పాల్గొని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై బీఎల్ఏలకు అవగాహన కల్పించారు.
రెండో దశ ఓటర్ల జాబితా సవరణలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ సభలకు బీఎల్ఏలు తప్పనిసరిగా హాజరై, ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన వారు, ఒకటికి మించి నమోదైన ఓట్లు వంటి అంశాలతో కూడిన జాబితాను మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని దిశానిర్దేశం చేశారు.
అసాధారణంగా కనిపించే ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించి, వాటికి సంబంధించిన వాస్తవ వివరాలను నిర్ధారించుకోవాలని సూచించారు. సంగారెడ్డి నియోజకవర్గంలో సుమారు 64 వేల ఓట్లపై స్పష్టత వచ్చే వరకు బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేయాలని నాయకులు తెలిపారు. ఇప్పటికీ గణన పత్రాలు అందని అర్హులైన ఓటర్లకు తప్పనిసరిగా ఫారం-6 అందజేసి, వారి ఓటు హక్కు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరణించిన వారిగా లేదా గైర్హాజరైన వారిగా నమోదైన ఓటర్ల ఇళ్లకు బీఎల్ఏలు స్వయంగా వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఇది అత్యంత కీలకమైన అవకాశమని, ప్రతి ఓటు వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా జాబితా రూపొందించేందుకు కృషి చేయాలని జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఎల్ఏలకు పూర్తి సహకారం అందించి ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ద్వాదశ జ్యోతిర్లింగేశ్వర ఆలయంలో వైభవంగా కళ్యాణ మహోత్సవం..



**పెద్ద శంకరంపేట, ఆగస్టు26 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని ద్వాదశ జ్యోతిర్లింగేశ్వర ఆలయంలో బుధవారం శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర దేవత కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో ద్వాదశ జ్యోతిర్లింగేశ్వర ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పందిరిలో అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర దేవత కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో వైభవంగా జరిపించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు కొత్త ప్రభులు. . దాదిగారి గంగాధర్. కందుకూరి నర్సింలు. గడ్డం వెంకటేశం. కందుకూరి రవీందర్ . పి సంతోష్.. రాఘవులు. రాజు. శివశంకర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డాగ్ స్క్వాడ్ సిబ్బందితో ముమ్మర తనిఖీలు

- గంజాయి మత్తులో యువత బానిసకు గురికావద్దని తనిఖీలు





**న్యాల్‌కల్, ఆగస్టు 26 (జనంసాక్షి):** గంజాయి మత్తులో యువత బానిసకు బలి కావద్దనే ముందస్తు చర్యల్లో భాగంగా.. డాగ్ స్క్వాడ్ పోలీస్ సిబ్బందితో ముమ్మర తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వులు, స్థానిక ఎస్సై సుజిత్ ఆదేశం మేరకు.. జిల్లా డాగ్ స్క్వాడ్ బృందాలు, స్థానిక పోలీస్ సిబ్బంది బుధవారం మండలంలోని చినిగేపల్లి, గణేష్ పూర్ గ్రామాల్లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. పలు దుకాణాలు, హోటళ్ళు, పాన్ షాపులు, తదితర ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు యువత పాల్పడితే కేసులు తప్పవని, స్థానిక పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ప్రేమానురాగాలకు ప్రతిరూపం మహమ్మద్ ప్రవక్త



**న్యాల్‌కల్, ఆగస్టు 26 (జనంసాక్షి):** ప్రేమానురాగాలు, కరుణ, సేవానిరతికి ప్రతిరూపం మహమ్మద్ ప్రవక్తని.. ప్రవక్త ప్రవచనం ఎందరికో మార్గదర్శకమని మండలంలోని హుసేళ్ళి గ్రామ సర్పంచ్ రేవంత్ పేర్కొన్నారు. బుధవారం "మిలాద్ ఉన్ నభి" పర్వదినం శుభ సందర్భంగా గ్రామంలోని ప్రార్థన ఆవరణలో ముస్లిం సోదరులకు మహా ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# పోతారం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా...



**తూప్రాన్, ఆగస్టు 26(జనంసాక్షి):** ప్రజల సౌకర్యార్థం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని పోతారం సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ తెలిపారు. పోతారం గ్రామంలో ఇది దీపాలు ఏర్పాటు చేసిన సందర్భంగా మాట్లాడారు.
పోతారం గ్రామంలో గ్రామం నుండి గ్రామ శివారు వరకు వీధి దీపాలను చేశామని, సాయంత్రం వేళల్లో సరైన వెలుతురు లేకపోవడంతో విద్యార్థులు, గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించి, ప్రజల సౌకర్యం మరియు భద్రతను దృష్టిలో ఉంచుకుని వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంత ఖర్చైనా వెనుకాడకుండా... సొంత ఖర్చులతో ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి!
అందరి సహకారంతో గ్రామం నుండి గ్రామ శివారు వరకు వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని ఈరోజు దిగ్విజయంగా పూర్తి చేశారు. గ్రామ ప్రజలకు ఎంతోకాలంగా అవసరమైన వీధి దీపాల ఏర్పాటు పూర్తి కావడం పోతారం గ్రామ అభివృద్ధిలో మరో ముందడుగుగా భావిస్తున్న అన్నారు.
ఈ వీధి దీపాల ఏర్పాటుతో రాత్రి వేళల్లో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు మరియు గ్రామ ప్రజలకు వెలుతురు, భద్రతతో పాటు ఎంతో సౌకర్యం కలగనుంది.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇమ్మడి దుర్గమ్మ , వార్డు సభ్యులు మన్నే సురేష్, ఇమ్మడి నరేందర్, లైన్మెన్ రాజు, ఎర్రోల్ల సురేష్ గ్రామస్తులు బడికోల్ భూపాల్రెడ్డి, బడికోల్ భరత్ రెడ్డి, తుమ్ముల నరేందర్ రెడ్డి, తుమ్ముల దేవేందర్ రెడ్డి, పుట్ట నవీన్ కుమార్, తలారి ప్రశాంత్ ముదిరాజ్, చెలిమెల రాకేష్ గౌడ్, వడ్ల నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ బాధితులకు అండగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కొత్తపల్లి ఆగస్టు 26 (జనంసాక్షి):** మండలంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులతో ఇళ్లు, ఆస్తులు కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత ప్రజలను మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. రోడ్డు విస్తరణ కారణంగా తమ నివాసాలు, ఆస్తులు కోల్పోతున్నామని బాధితులు తమ ఆవేదనను నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. కుటుంబాల పరిస్థితి, ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. వారి సమస్యలను ఓపికగా విన్న ఆయన బాధితులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మీకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తాను, మీ సమస్యల పరిష్కారం కోసం బాధ్యత తీసుకుని ముందుండి పోరాడుతాను, ప్రభుత్వం నుంచి తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తాను అని ఆయన హామీ ఇచ్చారు. రోడ్డు విస్తరణ అభివృద్ధికి అవసరమైనప్పటికీ, దాని కారణంగా సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయమైన పరిహారం, పునరావాసం, అవసరమైన ఇతర సహాయం అందేలా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు కష్టాల్లో ఉన్న సమయంలో వారికి అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని పట్నం నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బాధిత కుటుంబాలు ఆందోళన చెందవద్దని, సమస్య పరిష్కారం అయ్యే వరకు వారి తరఫున పోరాడుతానని భరోసా కల్పించారు.

# చేనేత కార్మికులు
# చేనేత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోండి

- **పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల జయరాములు**



**మెదక్ టౌన్, ఆగస్టు 26 (జనంసాక్షి):** మెదక్ జిల్లాలోని ఆయా మండల పరిధిలో ఉన్నటువంటి 50 సంవత్సరాలు నిండిన పద్మశాలీలు పింఛను కోసం ఈనెల 30వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల జయరాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లు రాని వారి పేర్లు మీయొక్క ఆధార్ కార్డు నామిని, ఆధార్ కార్డు,రేషన్ కార్డు జత చేసి చేసి మీమీ మండల,గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులకు చేరే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. చేనేత పింఛన్ వ్యవస్థను మనందరికీ అందే విధంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాట్ రాజకుమార్ మన సంఖ్యను నిరూపించు కోవడం కోసం ప్రయత్నం చేస్తున్నారని సూచించారు.

# ఆలయ పునర్నిర్మాణానికి అంకురార్పణ



**నారాయణపేట, ఆగస్టు26 (జనంసాక్షి):** నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో బుధవారం గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి అంకురార్పణ చేశారు. సర్పంచ్ నాగిరెడ్డి, జోగిని శంకరప్ప, వేద మంత్రోశ్చరణల మధ్య శాస్త్రోక్తంగా పోచమ్మ తల్లికి, గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పోచమ్మ, నాగదేవతల పాత విగ్రహాలను అక్కడి నుంచి రామలింగేశ్వర స్వామి ఆలయం వద్దకు చేర్చారు.పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ స్థలంలో జెసిపి సహాయంతో భూమిని చదును చేశారు. నేడు ఉదయం 10 గంటలకు దివ్యమైన ముహూర్తములో పునర్నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న పవిత్ర కార్యక్రమానికి గ్రామస్థులు సంఘటితంగా ముందుకు వచ్చి ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బడంపేటలో 'లోక కల్యాణార్థమై'
# పాదయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ



**కోహీర్, ఆగస్టు 26 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం బడంపేట గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ రచ్చన్న స్వామి దేవస్థానంలో లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ నిర్వహించనున్న 4వ 'లోక కల్యాణార్థమై' ఆధ్యాత్మిక పాదయాత్ర గోడపత్రిక, ఆహ్వాన పత్రికలను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ దయానంద్ పాటిల్, పాదయాత్ర నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందిన అనంతరం పాదయాత్రకు సంబంధించిన గోడపత్రికలు, ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. లోక శాంతి, సకల జనుల సుఖసంతోషాలు, సౌభాగ్యం, సౌభ్రాతృత్వం కోసం ఈ ఆధ్యాత్మిక పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**సెప్టెంబర్ 6న ఆధ్యాత్మిక సందడి..**

నాలుగోసారి నిర్వహించనున్న ఈ పాదయాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. పాదయాత్రలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. పాదయాత్ర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు.
ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి జహీరాబాద్, బీదర్, నారాయణఖేడ్, చిట్టుప్ప, సదాశివపేట్ ప్రాంతాల్లోని 'వేంకటేశ్వర షాపింగ్ మాల్' సహకారం అందిస్తోందని నిర్వాహకులు వెల్లడించారు.

# బాలాజీ ఫర్టిలైజర్ నూతన దుకాణ ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





**మెదక్ టౌన్, ఆగస్టు 26(జనంసాక్షి):** మెదక్ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న శ్రీ బాలాజీ ఫర్టిలైజర్ నూతన దుకాణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు. మున్సిపల్ చైర్మన్ రాధిక,మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యా నూతనంగా ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ దుకాణం ప్రారంభించారు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, దుకాణం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావ్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులు అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమని అన్నారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను అందిస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా సేవలు అందించాలని దుకాణ యాజమాన్యానికి సూచించారు. నూతనంగా ప్రారంభించిన శ్రీ బాలాజీ ఫర్టిలైజర్ దుకాణం వ్యాపార రంగంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. దుకాణ యజమాన్యం పాటు మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగ రాధికా భూపతి రాజు, మెదక్ మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్. ఈ కార్యక్రమంలో దుకాణ యజమానులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెండే రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజ్ , కాంగ్రెస్ నాయకులు సిబ్బంది, స్థానికులు, రైతులు తదితరులు పాల్గొని నూతన దుకాణ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ ఎమ్మెల్యేను మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించింది.

# పోలీసుల పటిష్ట బందోబస్తు.. ప్రశాంతంగా ముగిసిన వేడుకలు





**మెదక్ బ్యూరో, ఆగస్టు 26 (జనంసాక్షి):** మెదక్ జిల్లా వ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. మెదక్ టౌన్, చేగుంట, శంకరంపేట-ఏ, టేక్మాల్, నార్సింగి, నర్సాపూర్ పట్టణాలతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. వేడుకలు, ప్రార్థనలు, ఊరేగింపుల సందర్భంగా ప్రజల రాకపోకలు, ప్రధాన కూడళ్లు, ప్రార్థనా మందిరాలు, సున్నితమైన ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించారు. ఊరేగింపుల సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో నియంత్రణ చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలు, మొబైల్ పెట్రోలింగ్, రూట్ మొబైల్ బృందాల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించారు. మత సామరస్యం, పరస్పర గౌరవం, శాంతియుత వాతావరణాన్ని కాపాడుతూ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలకు జిల్లా పోలీసు శాఖ కృతజ్ఞతలు తెలిపింది. పోలీసులకు సహకరించిన మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులను అధికారులు అభినందించారు. జిల్లాలో అన్ని పండుగలను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహిస్తూ మెదక్ జిల్లా ప్రశాంతతకు ప్రజలు సహకరించాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

# న్యాల్‌కల్‌లో లోకకళ్యాణార్థం మహాయజ్ఞం

- **సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు భారత్**
- **ఆర్యసమాజ్ వారి ఆధ్వర్యంలో 34 గురు దంపతులతో క్రతువు**



**న్యాల్‌కల్, ఆగస్టు 26(జనంసాక్షి):** ప్రపంచంలోనే సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు పేరొందిన మాతృభూమి, కర్మభూమి భారత్. శతాబ్దాల కాలంగా ఏ ప్రాంతంలో నైతే సంప్రదాయాలు, సంస్కృతి, కళలు మరింతగా వృద్ధి చెందుతాయో ఆ ప్రాంతాల్లో ప్రశాంతత, భక్తిభావం, ప్రేమానురాగం, అభివృద్ధి సాధించగలుగుతుందని జహీరాబాద్ నియోజకవర్గం ఆర్య సమాజ్ అధ్యక్షుడు రామచంద్రయ్య మాస్టర్ భక్తులకు ఉపదేశం చేశారు. బుధవారం న్యాల్ కల్ లోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో.. ఆర్యసమాజ్ వారి ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం "మహాయజ్ఞాన్ని" నిర్వహించారు. గ్రామానికి చెందిన 34గురు దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో యజ్ఞ క్రతువులో పాల్గొన్నారు. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగింది. ప్రజలు సుఖ, సంతోషాలు, అష్ట ఆయురారోగ్యాలు, వర్షాలు విస్తారంగా కురిసి పాడి, పంటలతో రైతాంగం సుఖ, సంతోషాలతో జీవనం సాగించాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రముఖ సంగీత కళాకారుడు చంద్రశేఖర్ పాడిన భక్తి గేయాలు ఎంతగానో ఆకట్టుకొని ప్రత్యేకంగా నిలిచాయి. ఆర్యసమాజ్ కార్యనిర్వాహక సభ్యుడు రాజేశ్వరిచారి సతీమణి.. రూపారాణి జన్మదినాన్ని భక్తమండలి సభ్యులు, పలువురు భక్తులు ఘనంగా నిర్వహించి సన్మానించారు. శ్రావణమాసం కార్యక్రమంలో భాగంగా న్యాల్ కల్ కు చెందిన హోతి నాగిశెట్టి కుటుంబ సభ్యులు ఉదయం శ్రీ రామలింగేశ్వరునికి రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. వేద పండితుడు సంతోష్ మంత్రోచ్ఛరణల మధ్య రుద్రాభిషేక కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అనంతరం భక్తులకు మహాప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్యసమాజ్ ప్రధాన కార్యదర్శి సుదీర్ బండారి, పూర్వ గౌరవ అధ్యక్షుడు ఈశ్వర్ మాస్టర్, ప్రముఖ కళాకారుడు చంద్రశేఖర్, సుదర్శన్ బండారి, స్థానిక భక్తులు రామ్ చందర్ రావ్ పవర్, నరసింహారెడ్డి, అశోక్ కుమార్, మహాలింగప్ప, విట్టల్ రెడ్డి, అశోక్, నవీన్, తదితర యువభక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్షుడు భాగీ కృష్ణయ్య పిలుపు




**జడ్చర్ల, ఆగస్టు 26 (జనంసాక్షి):** సెప్టెంబర్ 6 నుండి 8 వరకు కరీంనగర్‌లో జరగబోయే ఏఐటీయూసీ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భాగీ కృష్ణయ్య పిలుపునిచ్చారు. జడ్చర్ల ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆవరణలో మహాసభల పోస్టర్లు, కరపత్రాలను ఆయన బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిన ఏఐటీయూసీ, స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు కార్మిక హక్కుల పరిరక్షణకు ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న 8 గంటల పని దినం, కార్మిక చట్టాలను కాపాడుకోవాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ప్రకటించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ మహాసభల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నరసింహ, భాస్కర్ రెడ్డి, పద్మ, నీలమ్మ, నాగరాజు, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా గయాబ్...

**మల్దకల్, ఆగస్టు 26 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తర్వాత రైతన్నలకు రైతు బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరంతరంగా భీమా పథకాన్ని అమలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 2023 సంవత్సరంలో రాగా ఇప్పటి వరకు కొనసాగించిన రైతు బీమా పథకాన్ని ఈనెల 13వ రద్దు చేసింది.

ప్రస్తుతం బీమా సదుపాయం దూరమైంది. పథకం కొనసాగింపు పై ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో మిగిలిన బాధిత కుటుంబాలకు పరిహారం అందేలా చూడాలని సిబ్బందికి వ్యవసాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. దీంతో మండలంలో బాధిత కుటుంబాలకు చెల్లింపులకు గాను క్షేత్రస్థాయిలో కసరత్తు ప్రారంభించారు. మండలంలో మొత్తం మంది రైతులు ఉన్నారు.2025 26 లో రైతు బీమా సదుపాయం పొందిన వారిలో 240 మంది రైతులు వివిధ కారణాలతో మృతి చెందారు.మరో కొంతమందికి భీమ పరిహారం చెల్లించాల్సి ఉంది.వివిధ కారణాలతో వీటిని వ్యవసాయ శాఖ పెండింగ్లో పెట్టింది.

గత రైతు బీమా ఈ నెల 13న తేదీతో ముగిసింది. ప్రభుత్వం మళ్లీ రెన్యువల్ చేయాల్సి ఉండగా మరో విధంగా బీమా ప్రణాళిక రూపొందిస్తున్నామంటూ ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుంది.ప్రస్తుతం రైతు బీమా కొనసాగింపుకు ఆదేశాలు జారీ చేయలేదు. వచ్చే నవంబర్ 19వ తేదీన ఇందిరాగాంధీ జయంతి రోజున ఇందిరా జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ప్రస్తుతం చనిపోయిన కుటుంబాలకు రైతు బీమా చెల్లించాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ఈ పథకం రద్దయిన నుండి ఇప్పటివరకు దాదాపు పదిమంది చొప్పున చనిపోయినట్టు అధికారులు చెబుతున్నారు.

# నెట్టెంపాడు కోసం
# ఎంపీకి వినతి..రెండు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వండి



**ఎర్రవల్లి, ఆగస్టు 26 (జనంసాక్షి):** అలంపూర్ నియోజకవర్గంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి పర్యటించారు. ఉండవెల్లి మండలంలో పర్యటనకు వచ్చిన ఆయనకు ఎర్రవల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.గొర్రెలు, మేకల కార్పొరేషన్ చైర్మన్ సరిత తిరుపతయ్య, ఎర్రవల్లి మాజీ మండల అధ్యక్షులు, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూలదండలతో స్వాగతించారు. అనంతరం నెట్టెంపాడు రిజర్వాయర్ సాధన సమితి సభ్యులు ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ.. ఎర్రవల్లి, ఇటిక్యాల మండలాల్లో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే నెట్టెంపాడు ప్రాజెక్టు 90 శాతం కాంగ్రెస్ హయాంలోనే పూర్తయిందని, మిగిలిన 10 శాతం పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. 99, 100, 101 ప్యాకేజీలను పూర్తి చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

# ఆర్డీఎస్‌కు వెంటనే నీళ్లు విడుదల చేయాలి

**ఆర్డీఎస్ నీటిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీజేపీ**



**రాజోలి, ఆగస్టు 26 (జనంసాక్షి):** ఆర్డీఎస్‌కు వెంటనే నీరు విడుదల చేయాలని, తుమ్మిళ్ల లిఫ్ట్ పరిధిలోని మల్లమ్మ కుంట రిజర్వాయర్ పనులను త్వరగా ప్రారంభించాలని బుధవారం బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రాజోలి మండల అధ్యక్షుడు కనికే శశికుమార్ ఆధ్వర్యంలో తుమ్మిళ్ల లిఫ్ట్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్. రామచంద్రారెడ్డి మాట్లాడారు. 2018లో తుమ్మిళ్ల లిఫ్ట్‌ను ప్రారంభించినప్పటికీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లేకపోవడంతో చివరి ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదన్నారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులు ఆలస్యం కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.02 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచి, ఆర్డీఎస్ డి-40 వరకు చివరి ఆయకట్టు రైతులకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. కర్ణాటక ప్రాంతంలోని ఆర్డీఎస్ పరిధిలో నీరు వస్తున్నప్పటికీ తెలంగాణ రైతులకు ఎందుకు నీరు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. వెంటనే ఆర్డీఎస్ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంఘాల సంజీవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్దూర్ అశోక్, మాన్దొడ్డి ఉపసర్పంచ్ భీమన్న, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ప్రకాశం, రవి గౌడ్, నరేష్, నాగరాజ్, ప్రవీణ్, శేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్‌పేటలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు




**గోపాల్‌పేట, ఆగస్టు 26 (జనంసాక్షి):** గోపాల్‌పేట గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగను గ్రామస్థులు భక్తిశ్రద్ధ లతో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామంలోని మహిళలు, చిన్నారులు, కోడళ్లు, ఆడపడుచులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు.

బోనాల సందర్భంగా చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయ వాయిద్యాలు, భక్తి గీతాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. గ్రామ పెద్దలు, యువత, మహిళలు సమన్వయంతో ఏర్పాట్లు చేయడంతో వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. పోచమ్మ తల్లి బోనాల పండుగను ప్రతి సంవత్సరం గ్రామంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ వేడుకలు గ్రామ ప్రజల ఐక్యతకు, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు. బోనాల సందర్భంగా గ్రామస్థులందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# గద్వాలకు చేరిన రవిదాస్ జ్యోతి కలశం



**గద్వాల, ఆగస్టు 26(జనంసాక్షి):** సంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల్లో భాగంగా వారణాసి నుండి తీసుకొచ్చిన జ్యోతి కలశం గద్వాల జిల్లాకు చేరుకుంది. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకత్వం కలశాన్ని అందజేసింది. ఏడు నెలల పాటు ఈ కలశం జిల్లాలోని ప్రతి మండల, గ్రామాల్లో ఊరేగనుంది.

ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం రవిదాస్ చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే నిజమైన నివాళి అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకటరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్, కేకే రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జయశ్రీ నరసింహ, నాయకులు దాస్, శ్రీనివాసులు, నరసింహ శెట్టి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం గ్రామంలో 1096 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

- 15 ఏళ్ల తర్వాత పేదలకు రేషన్ కార్డులు.. లబ్ధిదారుల్లో ఆనందం
- గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ ఆధ్వర్యంలో



**కొల్చారం, ఆగస్టు 26 (జనంసాక్షి):** కొల్చారం మండల కేంద్రంలోని కొల్చారం గ్రామానికి మంజూరైన 1,096 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ దేవన్నగారి శేఖర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.గత 15 ఏళ్లుగా రేషన్ కార్డులు మంజూరు కాలేదని లబ్ధిదారులు గుర్తుచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవన్నగారి శేఖర్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందిస్తూ పేదల కళ్లల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందించడంతో పాటు లబ్ధిదారులకు ఆరు కిలోల సన్నబియ్యం అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరంపల్లి రాణి గోపి, వార్డు సభ్యులు కృష్ణ, అంజనిపుత్ర, సత్యనారాయణ, షేకులు, ఎర్రోళ్ల శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వర్ రెడ్డి, ఆశన్నగారి శ్రీశైలం, జిపిఓ స్వామిదాస్, బొజ్జ వెంకటరమణ, డాక్టర్ బాలరాజు, కారోబార్ వడ్ల ప్రభాకర్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజ్వారంలో కృష్ణారెడ్డి ఇంట్లో దొంగతనం



**మల్దకల్, ఆగస్టు 26 (జనంసాక్షి):** మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో గత ఆదివారం వై కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు కలిసి హైదరాబాదుకు వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండడంతో గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారు అభరణాలు వెండి కొంత నగదు దొంగలించి వెళ్లారు. కుటుంబ సభ్యులు హైదరాబాద్ నుండి తిరిగి వచ్చిన తర్వాత ఇంటి దగ్గర వచ్చి చూస్తే ఇంటి తాళాలు పగలగొట్టడం గమనించారు.మంగళవారం కృష్ణారెడ్డి ఇంటికి ఉన్న సీసీ కెమెరా పగలగొట్టి ఎత్తుకెళ్లారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు వెంటనే స్థలానికి సంఘటన స్థలానికి ఎస్సై శ్రీహరి చేరుకొని పరిశీలించారు. గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ గ్రామానికి చేరుకొని ఇంట్లో ఉన్న బీరువా వస్తువులను పరిశీలించారు. క్లూస్ టీం వారు వివరాలను సేకరించి వెళ్లిపోయారు. రోజురోజుకు గ్రామాలలో పట్టపగలు దొంగతనాలు జరగడంతో గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# ప్రవక్త బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

- ప్రవక్త చూపిన కరుణ, సమభావం శ్రేయోదాయకం
- మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి





**జడ్చర్ల, ఆగస్టు 26 (జనంసాక్షి):** మహమ్మద్ ప్రవక్త బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం సోదరులు మిలాద్-ఉన్-నబి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పవిత్ర శాంతి ర్యాలీలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డిలు వేర్వేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, ప్రేమ, సహనం మరియు మానవత్వం వంటి ఉత్తమ విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ ఐక్యతతో, పరస్పర గౌరవంతో ముందుకు సాగుతూ ప్రాంతీయ అభివృద్ధికి, శాంతి సామరస్యాల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ శాంతి ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన సన్మార్గం, ఆయన బోధించిన కరుణ, సమభావం లోకానికి శ్రేయోదాయకమని వ్యాఖ్యానించారు. సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు ఎల్లప్పుడూ వెల్లివిరియాలని కోరుకుంటూ ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్ నబీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, యువత పాల్గొని ర్యాలీని నిర్వహించారు.


# మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- మంత్రి వాకిటి శ్రీహరికి వినతిపత్రం

**మక్తల్, ఆగస్టు 26 (జనంసాక్షి):** మిషన్ భగీరథ (సత్యసాయి సెగ్మెంట్) కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ & ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో, యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు, నాయకులు మహేష్ మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం స్పందించి రాబోయే 15 రోజుల్లో సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మె బాట పడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు రాజప్ప, బ్రహ్మానందం, శ్రీనివాస్ శెట్టి, ఖాసీం, విజయ్, సి.వై.కె. రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటినుంచి మార్కండేయస్వామిత్సవాలు



**నారాయణపేట, ఆగస్టు 26(జనంసాక్షి):** నారాయణపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి ఉత్సవాలు ఈనెల 27 నుంచి రెండు రోజులు పాటు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని నిర్వహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజలతో పాటు యజ్ఞం, యజ్ఞో పవిత ధారణ, స్వామి వారి పల్లకి సేవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భక్తులు సహకరించాలని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు క్యాతన్ రఘునాథ్ కోరారు. స్వామివారి వేడుకలను ఘనంగా చేపట్టేందుకు ప్రతి ఒక్కరు విరాళాలు అందించి సహకరించాలని అన్నారు. 27, 28 తేదీల్లో జరిగే రాఖీ పౌర్ణమి వేడుకల్లో ప్రతి ఒక్కరు తరలివచ్చి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ కార్యదర్శి తిలక్ బాబు, ఉపాధ్యక్షులు తాటి కృష్ణ, కర్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గంలో గ్రామ, వార్డు సభలు

- తహసీల్దార్ నర్సింగరావు

**జడ్చర్ల, ఆగస్టు 26 (జనంసాక్షి):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణలో భాగంగా గురువారం జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలు, వార్డుల్లో ప్రత్యేక సభలు నిర్వహిస్తున్నట్లు బుధవారం తహసీల్దార్ నర్సింగరావు తెలిపారు. సభలలో నోటీసులు పొందిన ఓటర్ల సందేహాల నివృత్తితో పాటు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా అబ్సెంట్, డెత్, డబుల్ జాబితాలను ప్రజల సమక్షంలో చదివి వినిపిస్తారు. అనంతరం నోటీసులు అందిన ఓటర్లు తమ అభ్యంతరాలను, క్లైమ్‌లను తెలియజేసేందుకు సెప్టెంబర్ 1 నుండి 15 వరకు విచారణలు (హియరింగ్స్) చేపడతారు.

ఇందులో భాగంగా నో మ్యాపింగ్ విచారణలను గ్రామీణ ప్రాంత ఓటర్లకు తహసీల్దార్ కార్యాలయంలో, పట్టణ వాసులకు బాదేపల్లి పురపాలక సంఘం (మునిసిపాలిటీ) కార్యాలయంలో నిర్వహిస్తారు. అలాగే లాజికల్ ఎర్రర్స్ విచారణలు ఆయా గ్రామ పంచాయతీలు, వార్డు కార్యాలయాల్లోనే జరగనున్నాయి. ఓటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అందరూ ఈ సభలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బోనాల పండగలో పెద్దలకు ఘన సన్మానం



**తెలకపల్లి, ఆగస్టు 26 (జనంసాక్షి):** మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో బోనాల పండగను పురస్కరించుకుని మంగళవారం గ్రామ సంప్రదాయాలను గౌరవిస్తూ 80 ఏళ్ల పైబడిన పెద్దమనుషులను ఘనంగా సన్మానించినట్లు బుధవారం గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్ తెలిపారు. పెద్దల ఆశీర్వాదాలతో గ్రామం సుఖసంతోషాలతో, ఐకమత్యంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన గ్రామ ప్రజలకు సర్పంచ్ వెన్నెల శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కంచుపాడు వేదికగా సురవరం స్ఫూర్తి...

ముందుగా సురవరం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలు, త్యాగాలను నాయకులు కొనియాడారు. పేద ప్రజల కోసం, కార్మిక, రైతు హక్కుల కోసం సురవరం జీవితాంతం పోరాడారని సంపత్ పేర్కొన్నారు. ఆయన కీర్తి చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, చైర్మన్ సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి రూ.10వేల ఆర్థిక సహాయం

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ, ఆగస్టు 26 (జనంసాక్షి):** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన మాదుగుల జయరామ్ ఇంటి నిర్మాణం కోసం ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అంద జేశారు. ఆర్థిక ఇబ్బందులతో ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ఇబ్బంది పడు తున్న జయరామ్‌కు తన వంతు సహాయంగా ఈ మొత్తాన్ని అందించడం జరిగిందని తెలిపారు. పేద, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సూరమల్ల సుభాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తెలకపల్లి, ఆగస్టు 26 (జనంసాక్షి):** మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలోని సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ వినియోగించే వినియోగదారులు, రైతులకు నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ శాంతన్ తేజ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషన్‌లో ప్రస్తుతం ఉన్న 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి, దాని స్థానంలో 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పనుల కారణంగా నేడు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం...

- గద్వాలలో ఎగ్జిక్యూటివ్ భేటీ




**గద్వాల, ఆగస్టు 26 (జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ, జోగులాంబ గద్వాల జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి ఎగ్జిక్యూటివ్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణలో బీఎల్ఓలతో సమన్వయంతో పని చేసి అర్హులైన ఓటర్లందరినీ చేర్పించాలన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్న నేపథ్యంలో అనుబంధ విభాగాల కమిటీల నియామకాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు.

# ఘనంగా మిలాద్ నబీ పండుగ



**అయిజ, ఆగస్టు 26 (జనంసాక్షి):** అయిజ పట్టణంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఈద్ మిలాద్-ఉన్-నబీ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. మాసూమ్ అలీ మదర్సా కమిటీ ఆధ్వర్యంలో, అక్బర్ అలీ దర్గా నుండి తెలంగాణ చౌరస్తా వరకు ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక బందోబస్తు నిర్వహించిన పోలీస్‌శాఖ ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, ప్రేమ గౌరవం పరస్పర సహాయ సహకారం, ప్రతి ఒక్క మానవుడు కలిగి ఉండాలని మహమ్మద్ ప్రవక్త తెలియజేసినట్లు తెలిపారు.

# మత సామరస్యం, సోదరభావంతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**తెలకపల్లి, ఆగస్టు 26 (జనంసాక్షి):** మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోలో ముస్లిం సోదరులను కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా మత సామరస్యం, సోదరభావం, శాంతి, ఐకమత్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినం మానవత్వం, ప్రేమ, కరుణ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పర్వతాలు, సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, గౌరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సూర్య బాలగౌడ్, మాజీ ఎంపీటీసీ నిరంజన్, పెద్దూరు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: బడే సాబ్ యాదవ్



**అయిజ, ఆగస్టు 26 (జనంసాక్షి):** అయిజ నూతన మండల అధ్యక్షుడు పడేసాబ్ యాదవ్ కు నియామక పత్రం అందజేశిన మల్లురవి. ఎర్రవల్లి చౌరస్తాలో ఎంపీ మల్లురవి, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, రాష్ట్రగొర్రెల మేకల పెంపకదారుల సంఘం చైర్ పర్సన్ సరిత చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జయరాములు తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యాపార రంగంలో రాణించాలి

- పిఆర్ఏ స్క్వేర్ ఇంటీరియర్స్ నూతన ప్రారంభోత్సవంలో వంగ రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట, (జనంసాక్షి):** సిద్దిపేట పట్టణంలో పి.ఆర్.ఏ స్క్వేర్ ఇంటీరియర్స్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, సంస్థ నిర్వాహకులు కొలుపుల ప్రవీణ్ గని కలిసి నూతనంగా ప్రారంభించిన ఇంటీరియర్స్ సంస్థకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సిద్దిపేటలో నూతన వ్యాపార సంస్థలు ప్రారంభించడం అభినందనీయమని, యువత వ్యాపార రంగంలో రాణిస్తూ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. పి.ఆర్.ఏ స్క్వేర్ ఇంటీరియర్స్ సంస్థ భవిష్యత్తులో మంచి పేరు సంపాదించి, విజయవంతంగా ముందుకు సాగాలని కోరుకున్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో బాధితుడిపై దాడి ఘటనను ఖండించిన బీఎస్పీ

- తిమ్మాజిపేట ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లను తక్షణమే విధుల నుంచి తొలగించాలి: బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 26 (జనంసాక్షి):** తిమ్మాజిపేట పోలీస్‌స్టేషన్‌లో విచారణ పేరుతో బాధితుడిపై జరిగినట్లు ఆరోపణలు వస్తున్న దాడి ఘటనను బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) తీవ్రంగా ఖండించింది. పోలీసుల చేతిలో దారుణంగా కొట్టబడి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాలమూరు మహేందర్‌ను బుధవారం బీఎస్పీ నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. తిమ్మాజిపేట పోలీస్‌స్టేషన్‌లో జరిగినట్లు చెబుతున్న ఘటన అత్యంత అమానుషమైందని, ఇలాంటి చర్యలను బీఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. విచారణ కోసం పోలీస్‌స్టేషన్‌కు పిలిచిన పాలమూరు మహేందర్‌పై తిమ్మాజిపేట ఎస్ఐ తీవ్రంగా దాడి చేసినట్లు బాధితుడు ఆరోపిస్తున్నారని తెలిపారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, విధుల్లో ఉన్న ఒక కానిస్టేబుల్ తన మెడపై కాలు పెట్టగా, ఎస్ఐ తనపై మూత్ర విసర్జన చేసినట్లు ఆరోపించాడని పృథ్వీరాజ్ పేర్కొన్నారు. ఈ ఆరోపణలు వాస్తవమైతే అత్యంత తీవ్రమైన విషయమని, ఘటనపై ఎలాంటి పక్షపాతం లేకుండా సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ఘటనకు కారణమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న తిమ్మాజిపేట ఎస్ఐతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లను తక్షణమే విధుల నుంచి తప్పించాలని పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. బాధితుడు, ఆయన కుటుంబ సభ్యులపై ఎలాంటి ఒత్తిళ్లు లేదా బెదిరింపులు లేకుండా జిల్లా పోలీసు యంత్రాంగం తగిన రక్షణ కల్పించాలని కోరారు.బాధిత మహేందర్‌కు పోలీసు రక్షణ సమక్షంలో వైద్యం అందించాలని, ఆయన కుటుంబానికి పూర్తి భద్రత కల్పించాలని అన్నారు. బాధితుడి ఆరోగ్యం కుదుటపడిన అనంతరం ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా పోరాడుతామని పృథ్వీరాజ్ స్పష్టం చేశారు. అప్పటివరకు ఎలాంటి ప్రభావం, ఒత్తిళ్లకు తావులేకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎంక్వయిరీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విషయాన్ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్సీ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారని పృథ్వీరాజ్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కూడా ఈ ఘటనపై స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.అదేవిధంగా బాధిత మహేందర్‌తో పాటు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన వారిని కూడా పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే మాజీ సర్పంచ్ వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు బెదిరించి, గొంతు పట్టుకున్నట్లు వచ్చిన ఆరోపణలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్‌స్టేషన్ వంటి రక్షణ కల్పించాల్సిన ప్రదేశంలోనే ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమన్నారు. భవిష్యత్తులో పోలీస్‌స్టేషన్ ఆవరణల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధితుడి ఆరోగ్యం, కుటుంబ భద్రత, ఘటనపై నిష్పక్షపాత విచారణకు సంబంధించి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు పార్టీ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్లమెంట్ ఇన్‌చార్జి సి. కళ్యాణ్, జిల్లా ఈసీ మెంబర్ బాలస్వామి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ హర్ష ముదిరాజ్, అసెంబ్లీ అధ్యక్షులు పరుశరామ్, అసెంబ్లీ కమిటీ కార్యదర్శి మధు, తిమ్మాజిపేట మండల అధ్యక్షులు శంకర్, తాడూరు మండల అధ్యక్షులు ఆంజనేయులు, సెక్టార్ అధ్యక్షులు రాముడు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కుర్మిద్దకు అభివృద్ధి కళ.. ప్రజాసేవే నా ధ్యేయం: సర్పంచ్ పులగుర్ల కృష్ణారెడ్డి

- ప్రజల మధ్యే ఉంటా.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు సాధిస్తా
- విద్య, వైద్యం, ఉపాధికి ప్రాధాన్యం.. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- కుర్మిద్ద సర్పంచ్ పులగుర్ల కృష్ణారెడ్డితో ప్రత్యేక కథనం

**కల్వకుర్తి,ఆగస్టు 26(జనంసాక్షి):** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం లోనికుర్మిద్ద గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని సర్పంచ్ పులగుర్ల కృష్ణారెడ్డి అన్నారు.గ్రామ పాలకుడిగా కాకుండా సేవకుడిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తానని తెలిపారు.గ్రామ ప్రజలందరినీ తన ఆత్మబంధువులుగా భావిస్తూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజల సహకారంతో కురుమిద్దను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

**ప్రజల సమస్యలే.. తొలి ప్రాధాన్యం...**

గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇస్తానని కృష్ణారెడ్డి తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారుల సహకారంతో పరిష్కార మార్గం చూపేందుకు ప్రయత్నిస్తానన్నారు. గ్రామ పాలకుడిగా కాకుండా ప్రజల సేవకుడిగా పనిచేస్తూ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానని చెప్పారు.

**సీసీ రోడ్లు.. డ్రైనేజీపై ప్రత్యేక దృష్టి...**

కురుమిద్ద గ్రామంలో మరిన్ని సీసీ రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కూడా గ్రామానికి అవసరమన్నారు. ఇందుకోసం ప్రభుత్వ స్థాయిలో అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా నిధులు సమకూరితే మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం ఉంటుందన్నారు.

**అర్హులందరికీ పింఛన్లు.. సంక్షేమ పథకాలు...**

ప్రభుత్వం అమలు చేస్తున్న పింఛన్లు,సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని కృష్ణారెడ్డి అన్నారు. పథకాలపై అవగాహన లేని వారికి సమాచారం అందించి, అర్హులు దరఖాస్తు చేసుకునేలా సహకరిస్తానన్నారు. సంక్షేమ ఫలాలు అర్హుల గడపకు చేరేలా గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు.

**నిధులు.. సిబ్బంది అవసరం...**

గ్రామాభివృద్ధికి నిధులు కీలకమని సర్పంచ్ అన్నారు. సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో పాటు గ్రామానికి అవసరమైన ఇతర మౌలిక వసతుల కోసం ప్రభుత్వాన్ని నిధులు కోరనున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మెరుగ్గా అందాలంటే అవసరమైన సిబ్బంది, ఖాళీల భర్తీ,నియామకాల అంశంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ విషయాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

**విద్య.. వైద్యం.. ఉపాధి...**

గ్రామ అభివృద్ధిలో విద్య, వైద్యం, ఉపాధికి ప్రత్యేక స్థానం ఉంటుందని కృష్ణారెడ్డి తెలిపారు.గ్రామ యువతకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.విద్యతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడటం,యువతకు ఉపాధి అవకాశాలను పెంచడం తన లక్ష్యాల్లో భాగమన్నారు.

**నిరుద్యోగ నిర్మూలనకు కృషి...**

అవకాశం వస్తే నిరుద్యోగ నిర్మూలనను కూడా లక్ష్యంగా చేసుకుని పనిచేస్తానని సర్పంచ్ తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహిస్తానన్నారు. యువత అభివృద్ధి చెందితేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

**బీజేపీకి పట్టం.. బాధ్యత మరింత పెరిగింది...**

కురుమిద్ద గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీకి కాకుండా బీజేపీకి ప్రజలు పట్టం కట్టిన నేపథ్యంలో సర్పంచ్ పులగుర్ల కృష్ణారెడ్డిపై గ్రామాభివృద్ధి విషయంలో బాధ్యత మరింత పెరిగిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన ముందున్న ప్రధాన బాధ్యతగా ఆయన పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా గ్రామంలోని ప్రతి కుటుంబం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానన్నారు.

**ప్రజలే నా బలం...**

గ్రామ ప్రజలందరూ తనకు ఆత్మబంధువులేనని కృష్ణారెడ్డి తెలిపారు. ప్రజల




సూచనలు, సలహాలను తీసుకుంటూ గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలు,అధికారులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తే కురుమిద్దను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడం సాధ్యమవుతుందని చెప్పారు.

**ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...**

ప్రభుత్వం సహకరిస్తే కురుమిద్ద గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ పులగుర్ల కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. గ్రామానికి అవసరమైన నిధులు సాధించడం, మౌలిక వసతులు మెరుగుపరచడం, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం, విద్య-వైద్యం-ఉపాధికి ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలతో ముందుకు సాగుతానన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. కురుమిద్ద అభివృద్ధికి కొత్త బాట వేయడమే తన లక్ష్యమని తెలిపారు.